RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 సోమవారం22 జులై2024 పేజీలు : 6

Digital Edition

## ఢిల్లీలో నిరసన తెలుపుదాం..

వైఎస్ఆర్సీపీ అద్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి..

మన సాక్షి గొంతుక డెస్క్:



ప్రజలందరికీ మనం కలిసి అండగా నిలబడతాం రాష్ట్రంలో జరుగుతున్న దాడులను అరికడదాం ఏ ఒక్క కార్యకర్తకు గాని పార్టీ నాయకులకు కానీ ప్రజలకు గాని అన్యాయం జరిగితే సహించకుండా న్యాయపోరాటం చేద్దాం వారికి అండగా నిలబడదాం.

మాజీ సీఎం జగన్ పిలుపు పిలుపునిచ్చారు. వైసీపీ ఎంపీలతో పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం ముగిసింది.. దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ఎంపీ లకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ, శాంతి భద్రతల విషయంలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని చెప్పారు. వినుకొండలో జరిగిన హత్యను చూస్తే.. ఏపీ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఈ హత్య అని చెప్పారు. తన సొంత పార్లమెంట్ నియోజక వర్గం, తన తండ్రి పెద్దిరెడ్డి శాసన సభ నియోజక వర్గంలో ఎంపీ మిథున్ రెడ్డిపై దాడులు చేశారని జగన్ తెలిపారు. పోలీసులతో ముందే ప్లాన్ చేసి దాడులు చేశారని చెప్పారు. ఏపీలో రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలుపుతామని చెప్పారు. మంగళవారం నాటికి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు ఢిల్లీకి వస్తారని అన్నారు.

## మల్లికార్జున్ ఖర్గే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోడీ

మన సాక్షి గొంతుక డెస్క్:



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పుట్టినరోజు (జూలై 21). ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. 'కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు. మీరు దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాను' అని సోషల్ మీడియా ప్లాట్ఫారం ఎక్స్లో ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఖర్గే 1942 జూలై 21న జన్మించారు. కర్నాటకకు చెందిన దళిత నేత అయిన ఖర్గే సాధారణ కుటుంబ నేపథ్యం నుండి వచ్చారు. కర్నాటక కాంగ్రెస్ పార్టీలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పలు కీలక పదవులు చేపట్టారు. రెండు దశాబ్దాల తర్వాత గాంధీ కుటుంబయేతర తొలి కాంగ్రెస్ అధ్యక్షునిగా ఖర్గే నిలిచారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కూడా మల్లికార్జున్ ఖర్గేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోని అణగారిన, పేద ప్రజల హక్కులను కాపాడేందుకు ఖర్గే కృషి చేశారన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఖర్గేకు పుట్టిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఢిల్లీకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక డెస్క్:



తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు.. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన హైదరాబాద్ నుంచి బయలుదేరి ఢిల్లీ వచ్చారు.. ఈ మేరకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ అమలు చేసిన నేపథ్యంలో వరంగల్లో కృతజ్ఞత సభ నిర్వహించాలనే సర్కార్ యోచిస్తోంది. అయితే, ఆ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించేందుకు రేవంత్ ఢిల్లీకి వెళ్లినట్లుగా సమాచారం. . కాగా, ఇప్పటికే ఢిల్లీలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలసి సీఎం రాహుల్ గాంధీని కలవబోతున్నారు. ఈ పర్యటనలో పలు శాఖలకు చెందిన కేంద్ర మంత్రులతో కూడా రేవంత్ కలువనున్నారు..

## ఒడిశా పీసీసీ రద్దు

**మన సాక్షి గొంతుక డెస్క్:**



లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీఫలితాలు వైఫల్యంపై కాంగ్రెస్అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఒడిశా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ( ఒడిశా పీసీసీ)ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రద్దుచేశారు. ఒడిశా అధ్యక్షుడితో సహా మొత్తం పీసీసీని రద్దు చేయాలన్న ప్రతిపాదనను ప్రెసెడెంట్ ఖర్గే ఆదివారం ఆమోదం తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు, పీసీసీ, ఆఫీసు బేరర్లు, ఎగ్జిక్యూటీవ్ కమిటీ, జిల్లా, బ్లాక్, మండల్ కాంగ్రెస్ కమిటి, ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు, పలు విభాగాలు, సెల్స్ను రద్దుచేసినట్లు అధ్యక్షుడు ఖర్గే ఒక ప్రకటనలో వెల్లడించారు. తిరిగి పీసీసీని ఎంపిక చేసే వరకు డీసీసీ ప్రెసిడెంట్లను పీసీపీ ప్రెసిండెంట్లుగా నియమిస్తున్నట్లు తెలిపారు. రద్దు అయిన ఒడిశా పీసీసీకి ఇప్పటివరకు ప్రెసిడెంట్గా సరత్ పాట్నాయన్ పనిచేశారు.

## ఘనంగా అమ్మవారి బోనాలు

మన సాక్షి గొంతుక డెస్క్:

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళిఅమ్మవారి బోనాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా తొలి బోనాన్ని సమర్పించి పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సకాలంలో మంచి వర్షాలు పడి పంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. హైదరాబాద్ జంట నగరంలోనే కాకుండా వంద సంవత్సరాల నుంచి సంస్కృతి సాంప్రదాయాలతో ఈ బోనాలు ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి అవాంతరాలు జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి అన్నారు.



## తెలంగాణలో ఇంకా మూడు రోజులు వర్షాలు!

మన సాక్షి గొంతుక డెస్క్:

:

రాగల మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా ఉరుములు మెరుపులతోపాటు గంటకు 30కి. మీ నుంచి 40కి. మీ. వేగంతో ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. చిలికా సరస్సు వద్ద కేంద్రీకృతమైన వాయుగుండం రాత్రి ప్రస్ఫుటమైన అల్పపీడన ప్రాంతంగా బలహీనపడిందని తెలిపింది. ఈ అల్పపీడనం వాయువ్య దిశలో కదిలి ఆదివారం ఉదయం అంతర్గత ఒడిశా-ఛత్తీస్ గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రానున్న 12 గంటల్లో ఛత్తీస్గఢ్ ప్రాంతంలో అల్పపీడనంగా బలహీనపడే అవకాశముందని తెలిపింది.



## ఇంకా కొన్ని రోజులే బిజెపి పాలన

**మన సాక్షి గొంతుక డెస్క్:**

కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఎక్కువ కాలం పాలన కొనసాగించలేదు.. త్వరలోనే పడిపోతుందని సమాజ్వాదీ పార్టీ చీఫ్, ఎంపీ అఖిలేష్ యాదవ్ జోస్యం చెప్పారు . మతం పేరిట రాజకీయాలు ఎన్నో రోజులు నిలబడవు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అఖిలేష్ యాదవ్ ప్రస్తుతం బెంగాల్లో సందర్భంగా అఖిలేష్ ఆదివారం బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నేతృత్వం జరిగిన 'ధర్మతల ర్యాలీ'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ..'మతం పేరిట దేశాన్ని విభజించేందుకు కుట్రలు పన్నుతున్న శక్తులు తాత్కాలికంగా విజయం సాధించవచ్చు. కానీ, అంతిమంగా ఓడిపోతాయి. పశ్చిమ బెంగాల్ ప్రజలు బీజేపీని ఓడించారు. అధికారంలోకి వచ్చిన వారు చుట్టం చూపుగానే ఉంటారు.



## ఎర్రబంగారంలా మారిన టమాటా..?

మన సాక్షి గొంతుక డెస్క్:

తెలంగాణ వ్యాప్తంగా టమోటా రేట్లు భారీగా పెరుగుతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజులలో కిలో టమోటా 30 రూపాయలు నుండి 80 రూపాయలకు పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు టమోటా పంటలు దెబ్బతినడం, దిగుబడులు తగ్గిపోవడంతో టమోటా రేట్లు భారీగా పెరుగుతున్నాయి. 30 రూపాయలు ఉన్న కిలో టమోటా రెండు రోజులలో 80 రూపాయలకు పెరిగింది.

మన సాక్షి గొంతుక

సోమవారం22 జులై2024

# మెడికల్ జనరల్ స్టోర్ ప్రారంభోత్సవం..

**మన సాక్షి గొంతుక/ మల్లంపేట్ / తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెళ్లిమెల్లి సురేష్..**

దుండిగల్ మున్సిపల్ మల్లంపేట గ్రామంలో శారద శ్రీకాంత్ సంబంధించిన ఈశ్వర్ మెడికల్ జనరల్ స్టోర్ ను స్థానిక బిఆర్ఎస్ నేత మల్లంపేట్ 22వ వార్డు కౌన్సిలర్ సంధ్యా హనుమంతరావు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.





# బచ్చన్నపేట లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి.

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి.**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

కొడవటూర్ సిద్దేశ్వర స్వామి ( సిద్దుల గుట్ట ) గుడి ని ప్రభుత్వ పరంగా అభివృద్ధి చేయాలని మరియు శాసన మండలి లో ప్రస్తావన చేయాలి. బచ్చన్నపేట మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం తో పాటు కొడవటూర్ సిద్దుల గుట్ట ను ప్రభుత్వ పరంగా అభివృద్ధి చేసి, నిధులు మంజూరు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు జనగాం జిల్లా పర్యటన లో భాగంగా డిసిసి జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో పర్యటన నేపథ్యంలో భాగంగా తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా కోఆర్డినేటర్, టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు,దీనికి ప్రతిగా తీన్మార్ మల్లన్న స్పందిస్తూ తప్పకుండా బచ్చన్నపేట కు జూనియర్ కాలశాల మంజూరు తో పాటు సిద్దుల గుట్ట అభివృద్ధి కోసం మండలి లో ప్రస్తావించి నిధులు మంజూరు చేపిస్తామని అయన అన్నారు, కార్యక్రమం లో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు మంద దిలీప్, నాయకులు చిర్ర వీరాస్వామి, గండి ప్రవీణ్, ఆత్మకూరి సునీల్ కుమార్, యాకన్నా తదితరులు పాల్గొన్నారు..

# శంషాబాద్ లోగ్రామ దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని,ప్రార్థించినట్లు తెలిపిన ఎమ్మెల్యే**

**ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే**



**మన సాక్షి గొంతుక /జులై 21/రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

ఆషాడ బోనాలు పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో పలు వార్డులలోని దేవాలయాలలో అమ్మవార్లను దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ.... వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు మున్సిపాలిటీలో పోచమ్మ , మైసమ్మ బోనాల పండుగ సందర్భంగా ప్రకాష్ గౌడ్ పూజలో పాల్గొ ని శంషాబాద్ మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు క్షేమం కోరుతూ పూజలు జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డ,మాజీ





సర్పంచ్, గణేష్ గుప్త, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి , కౌన్సిలర్లు మేకల వెంకటేష్, వై కుమార్, భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్, పుష్పలత బుచ్చిరెడ్డి, కొనమల భారతమ్మ నరసింహ,స్రవంతి శ్రీకాంత్ రెడ్డి, కవితా ప్రసాద్ , సంతోష ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కొనమల శ్రీనివాస్,మురళి యాదవ్, సంతోష్ గౌడ్,తోట రాములు, సురేష్ గౌడ్ , నాగేష్ యాదవ్ , జంగయ్య, బంటి, హనుమంత్ ముదిరాజు, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీజేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ఐ క్యాంపు

**కంటి పరీక్షలు నిర్వహించిన సుమంత్ ఆస్పత్రి కంటి వైద్యులు**

మందులు కంటి అద్దాలు పంపిణీ చేసిన వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా



జులై 21 మన సాక్షి గొంతుక

ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా సేవలందిస్తున్న మీడియా జర్నలిస్టులకు వృత్తిపరమైన పనిలో కంటి సమస్య తలెత్తుతున్న సందర్భంగా పని ఒత్తిడిలో వైద్య పరీక్షలు చేయించుకోలేని జర్నలిస్టుల కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రముఖ కంటి వైద్యశాల సుమంత్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో జర్నలిస్టులకు ఆదివారం కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, మందులు అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని వివిధ మండలాల నుండి టీజేయూ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజేయూ షానూర్ బాబా మాట్లాడుతూ జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరు కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యము చేయరాదని సంబంధిత వైద్యులను సంప్రదించి తగు సూచనలను అనుసరించి వైద్యం చేయించుకుని కంటి అద్దాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా పూర్తిపరమైన పనులు వృత్తిపరమైన పనులలో దుమ్ము ధూళి ఎండ వాన చలి కాలాలను లెక్కచేయకుండా అనునిత్యం ప్రజల్లో తిరుగుతున్న జర్నలిస్టులకు వార్తల సేకరణలో కంప్యూటర్,మొబైల్ వాడడం నిత్యము బైక్ పై తిరగడం జరుగుతుందని దీంతో కంటి వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయని కాబట్టి కంటి విషయంలో ఎప్పుడూ అజాగ్రత్తగా ఉండొద్దు అని జర్నలిస్టులను కోరారు. జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్యం అందించిన కంటి ఆస్పత్రి డాక్టర్లకు, యజమాన్యానికి,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య,మహిళా కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దూడల అంబిక,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,గుర్రం మల్లేష్,సుధ గాని నవీన్ గౌడ్,జిల్లా కోశాధికారి సిరిల్,జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు దేవి రెడ్డి సత్తిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొ ప్పుల శ్రీనివాస్,గడ్డం సత్యనారాయణ,ఆత్మకూరు మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు,గుండాల మండల అధ్యక్షుడు సూరారపు నరేష్,ఆలేరు మండల అధ్యక్షుడు చింతకింది వెంకటేశ్వర్లు,మోటకొండూరు మండల అధ్యక్షుడు గట్టికొప్పుల శ్రీనివాస్,రాజపేట మండల అద్యక్షులు భూపతి శ్రీనివాస్,టీజేయూ జర్నలిస్ట్ సభ్యులు మోహన్ సునీల్ దశరథ సోమనర్సయ్య, సతీష్,శ్రీకాంత్,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ కి సీపీఎం వినతి.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని 174 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్ల పట్టాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని వారికి పట్టాలి ఇచ్చి సహకరించాలని వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిపిఎం వినతి పత్రాన్ని సమర్పించారు,ఈ సందర్భంగా సిపిఎం బచ్చన్నపేట మండలం ఇన్చార్జి సుంచు విజేందర్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న కొమురవెల్లి నుండి జనగామ కు వస్తున్న సందర్భంగా బచ్చన్నపేటలో సిపిఎం బృందం తీన్మార్ మల్లన్న కలిసి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందించి మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి గుసవాసులకు పట్టాలు వచ్చే విధంగా సహకరిస్తానని వారు అన్నారని ఆయన తెలిపారు,అదేవిధంగా గుడిసెలు వేసుకున్న గుడిసె వాసుల కాలనిలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట అయినా సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు మరియు సొంత ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతోపాటు ఐదు లక్షల రూపాయలు ఇస్తానన్న హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. అక్రమంగా పేదలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామగల్ల అశోక్, భూ పోరాట కన్వీనర్ పర్వతం నర్సింహులు, కడకంచి బాలరాజ్, చింతల కరుణాకర్ ,సమ్మయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి ఉన్నత చదువులకు 'కడియం' ఆపన్నహస్తం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/హన్మకొండ:



పేద విద్యార్థి ఉన్నత చదువులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి లు మేమున్నాం అంటూ ఆపన్న హస్తం అందించారు. వివరాల్లోకి వెళ్ళితే వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వీరారెడ్డి కుమారుడు మనిర్వేశ్ రెడ్డి ఎంసెట్ లో ర్యాంక్ సాధించి,కిట్స్ వరంగల్ సివిల్ ఇంజనీరింగ్ లో సీటు సాధించారు. కాలేజీ ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఎంపీ డా.కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి లు విద్యార్థి ఉన్నత చదువులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో కడియం ఫౌండేషన్ ద్వారా మనిర్వేశ్ రెడ్డి చదువులకు ఆర్థికంగా అండగా నిలిచిన ఎంపీ డా.కడియం కావ్య మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ....ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు విద్యార్థికి సూచించారు. మంచి పేరు తెచ్చుకోవాలని, ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాలేజీ ఫీజుకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎంపీ డా. కడియం కావ్య కి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి మనిర్వేశ్ రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోదేలా రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జనగాం గణపతి నియామకం

**మన సాక్షి గొంతుక, జూలై 21.**

**(చెన్నూర్)**



మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం సిర్సా గ్రామానికి చెందిన జనగామ గణపతిని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుమ్మిడి గోపాల్ నియమించడం జరిగినది. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇట్టి పదవి బాధ్యతలు అప్పజెప్పినటువంటి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నేను నా వంతుగా జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# ఏబీవీపీ జనగామ నగర కార్యదర్శిగా ములకల రాకేష్ నియామకం

విద్యార్థుల గుండెల్లో జాతీయ భావాలు నింపుతున్న ఏకైక సంస్థ ఏబీవీపీ

ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆయిత నిఖిల్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో ఏకశిల డిగ్రీ కళాశాల యందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏబీవీపీ జనగామ నూతన కార్యవర్గ ఎన్నికలో భాగంగా భాగంగా నూతన జనగామ నగర కార్యదర్శిగా ములకల రాకేష్ ని నియమించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆయిత నిఖిల్ హాజరైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో జాతీయ పునర్నిర్మానమే లక్ష్యంగా పనిచేస్తున్న సంస్థ కేవలం ఒక్క ఏబీవీపీ మాత్రమే అని అదేవిదంగా జ్ఞానం శీలం ఏకత అనే మూడు సిద్ధాంతాలను ప్రేరణగా తీసుకొని ఏబీవీపీ పనిచేస్తుందని అన్నారు. నేడు ప్రపంచంలోనే అత్యధిక మెంబర్షిప్ కలిగిన ఏకైక సంస్థ ఏబీవీపీ మాత్రమే అన్నారు. అదే విధంగా ఢిల్లీ యూనివర్సిటీలో ఆవిర్భవించిన ఏబీవీపీ నేడు దేశంలోని ప్రతి ఒక్క పట్టణంలో,పల్లెలో చూడకలుగుతున్నాం అంటే అది ఏబీవీపీ విద్యార్థులు పట్ల విద్యారంగ సమస్యల పట్ల చేసిన పోరాటాల ఫలితమే అన్నారు. ఏబీవీపీ విద్యార్థుల పక్షాన పోరాటాలే కాకుండా స్వాతంత్ర సమరయోధుల జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలు కళాశాల క్యాంపస్ లల్లో నిర్వహిస్తు మహనీయులు చరిత్రను విద్యార్థులకు తెలిసేవిధంగా చేస్తూ విద్యార్థుల గుండెల్లో జాతీయ భావాలు నింపుతున్న సంస్థ ఏబీవీపీ అని కొనియాడారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థి పోరాటాలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్,టెక్నీకల్ సెల్ కన్వీనర్ చిలువేరు హర్షవర్ధన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఫోన్ 9052308621 కు కాల్ చేసి సమాచారం పొందొచ్చు**

**వర్షాల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా ముందస్తు చర్య తీసుకుంటాం**

**చెరువు కట్టలు తెగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం**

**వరదలు వస్తే వాగులు వంకలు వైపు ప్రజలు వెళ్లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాం**

**సంబంధిత అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది**

**వెల్లడించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(జూలై,21):**
జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు.జిల్లాలో అధిక వర్షపాతం నమోదు కాకపోయినా ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 90523 08621 ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున,వరదల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని చెరువు కట్టలు కుంటలు తెగిపోకుంట అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇప్పటికే నిండిన చెరువులపై నీటిపారుదల శాఖ,రెవెన్యూ శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు.వరదలతో వాగులు,వంకలు పొర్లుతుండడం, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం వంటివి ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలన్నారు.ఆయా ప్రాంతాలలో సిబ్బందికి విధులు కేటాయిస్తూ ప్రజలను అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రతి ప్రాంతం పై అధికారులు నిఘా ఏర్పాటు చేయాలన్నారు.ప్రజలకు వరదలు పై అవగాహన కల్పించాలన్నారు.అవసరమైన చోట హెచ్చరికలు జారీ చేయాలన్నారు.వాతావరణ శాఖ అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు.భారీ వర్షాల కారణంగా కూలిపోయే అవకాశం ఉన్న శిథిలావస్థకు చేరిన ఇండ్ల ను గుర్తించి వాటిని ఖాళీ చేసే విధంగా హెచ్చరికలు జారీ చేయాలన్నారు.ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షాల వల్ల వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున అవసరమైన పరిసరాల పరిశుభ్రత శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా,తాగునీరు కలుషితం కాకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# గ్రామ దేవతలను దర్శించుకున్న ఎంపీ ఈటెల రాజేందర్

**ఎంపీ ఈటెల రాజేందర్ శాల్వతో సత్కరించిన బిజెవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్**



**మన సాక్షి గొంతుక /జులై 21/రంగా రెడ్డి జిల్లా బ్యూరో**



ఆషాడ బోనాలు పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో శిద్యంతి కాలనీ పెద్దల సమక్షంలో లోనిపలు వార్డులలోని దేవాలయాలలో అమ్మవార్లను దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ ఈటల రాజేందర్ అమ్మవారి బోనాల జాతరలో ఎంపీ ఈటెల రాజేందర్ గ్రామదేవతలను బోనాల జాతరలో పాల్గొన్ని, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు అనంతరం మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు శంషాబాద్ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజల మీద ఉండాలని ఈ సంవత్సరం రైతులకు సకాలంలో వర్షాలు రావడం పాడిపంటలు బాగా పండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ కు షాలువతో సత్కరించిన బీజేవైఎం నాయకులు మేకల ఆనంద ముదిరాజ్,ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, బీజేపీ పార్టీ నాయకులు, కాలనీ,పెద్దలు,నాయకురాలు,,జెర్కొని శంకర్,కొంకరి సతీష్,మెరుగు మురళి,ఉదయ్,పండు,శ్రీకాంత్,గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనుమయు ల హక్కుల సాధనకై చలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఆదివారం తలపెట్టిన ధర్నాకు మద్దతుగా జనగామ నుండి వడ్రంగి కమ్మరి వృత్తిదారులు తరలి వెళ్ళారు.ఈ క్రమంలో జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దీగోజు నర్సింహా చారి,మనుమయ సంఘం జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబాచారి,ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు,కోశాధికారి సాతెల్లి రాజు,యూత్ అధ్యక్షులు సరబోజు రాజు,ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్,జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దోజు గంగా భవాని మరియు సభ్యులు ఎర్రోజు అనంత ఆచారి,పడకంటి శ్రీరాములు,కందాలం యాక చారి,కందాలం నాగరాజు వెళ్లడం జరిగింది.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఆదివారం సాయంత్రం జనగామ లోని ఎల్ఐసి ఆఫీస్ దగ్గర గల బస్సు సెంటర్ నందు గుర్తు తెలియని వ్యక్తి చనిపోయినట్లు జనగామ పోలీసులు తెలిపారు.తను గత కొన్ని రోజులుగా గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియాలో తిరుగుతూ,తను నల్గొండ ప్రాంతానికి చెందిన వాడినని చెప్పేవాడని చుట్టుప్రక్కల వారు తెలుపుతున్నారని,అతని కుడి చేతి పై పుట్టుమచ్చ ఉందని,ఇతనిని గుర్తుపట్టిన వారు, ఇతని యొక్క వివరాలు తెలిసిన వాళ్లు జనగామ పోలీస్ స్టేషన్ఎస్.హెచ్.ఓ ఫోన్ 87126 85202,జనగామ పి.ఎస్ 87126 85032, ఎస్సై 87126 85259,87126 85260 నంబర్స్ లలో సమాచారం ఇవ్వగలరని తెలిపారు.



# కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలు.

మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-
షాద్ నగర్: గురు పూర్ణిమ సందర్భాన్ని పురస్కరించుకుని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో కోచ్ మాస్టర్ బాల్ రాజ్ ను,అహ్మద్ ఖాన్( బ్రూస్ లీ)చిన్నారులు కలిసి ఘనంగా వేడుక నిర్వహించారు.అనంతరం చిన్నారులు కోచ్ బాల్ రాజ్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో శిష్యుడు అహ్మద్ ఖాన్,చిన్నారులు పాల్గొన్నారు..



# శంషాబాద్ మున్సిపాలిటీ లో పోచమ్మ, మైసమ్మ బోనాల పండుగ

**హాజరైన చేవెళ్ల కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిషోర్ గుప్తా**

**మన సాక్షి గొంతుక /జూలై 21 / రంగారెడ్డి జిల్లా బ్యూరో**
ఆషాడ బోనాలు పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో పలు వార్డులలోని దేవాలయాలలో అమ్మవార్లను దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిషోర్ గుప్తా, ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.







# శంషాబాద్ మున్సిపాలిటీలోని పోచమ్మ దేవాలయంలో ముక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్ర నగర్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపిన ఎమ్మెల్యే**



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**
తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి రైతులు పంటలు పండించి అధిక దిగుబడి సాధించి సుఖసంతోషాలతో బోనాల పండగ అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.ఆదివారం శంషాబాద్ మున్సిపాలిటీలోఆషాడ బోనాలను పురస్కరించుకొనిఆర్బీ నగర్,పోచమ్మ గడ్డ,బాదర్ ఆలీ మక్తా,మధుర నగర్,శంషాబాద్ మున్సిపాలిటీ,ఎర్ పోర్ట్ కాలనీ,రాళ గూడ,సిద్ధాంతి, మున్సిపాల్టీ పరిధిలోనీ పలు బస్తిలు,పలు వార్డులలోని దేవాలయాలలో అమ్మవార్లను దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమములో మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మ మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,దూడల వెంకటేష్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి,కౌన్సిలర్లు మేకల వెంకటేష్,వై కుమార్,భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్,పుష్పలత బుచ్చిరెడ్డి,కొన్నమోల భారతమ్మ నరసింహ,స్రవంతి శ్రీకాంత్ రెడ్డి,కవితా ప్రసాద్,సంతోష ప్రభాకర్,కో ఆప్షన్ సభ్యులు,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,కొన్నమోల శ్రీనివాస్,మురళి యాదవ్,సంతోష్ గౌడ్,తోట రాములు,సురేష్ గౌడ్,నాగేష్ యాదవ్,జంగయ్య,బంటి,హనుమంత్ ముదిరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నా విషయం తేల్చండి..

### నా అప్లికేషన్లు చెత్తబుత్తలో వేశారా..మాజీ డీఎస్పీ నళిని ఆవేదన

## మాజి డిఎస్పీ ఘాటు లేఖ.!




### మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

రంగారెడ్డి జిల్లా బ్యూరో విభాగం:తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సడెన్‌గా ఒక మాజీ పోలీస్ అధికారి పేరు తెరపైకి వచ్చింది.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఆ ఉద్యోగిని బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోవడంతో పాటు.. ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. ఆమె ఆచూకీ తెలుసుకుని.. సీఎంను కలవాలంటూ మాజీ డీఎస్పీ నళినికి కబురు పంపారు.నేరుగా సీఎం పిలవడంతో ఆమె రేవంత్‌రెడ్డిని కలిశారు.నళినికి పోలీస్ శాఖలో గతంలో ఆమె పనిచేసిన హోదాకు తగ్గకుండా ఉద్యోగం ఇచ్చేందుకు ప్రతిపాదించగా.. నళిని తిరస్కరించారు. ప్రస్తుతం ఆమె అధ్యాత్మిక మార్గంలో ఉన్నానని,ఉద్యోగం చేసుందుకు తాను సిద్ధంగా లేనని స్పష్టం చేశారు.పోలీస్ ఉద్యోగానికి అవసరమైన ఫిట్‌నెస్‌తో తాను లేనని చెబుతూ...ప్రభుత్వం సహాయం చేయాలనుకుంటే వేద విద్య ప్రచారం కోసం సహాయం చేయాలని అడిగారు.దీనికి సంబంధించి రెండు వినతిపత్రాలను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు.నళిని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి దాదాపు 7 నెలలు అవుతున్నా..ఆమె చేసిన వినతులపై ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఆమె మరోసారి ప్రభుత్వానికి లేఖ రాశారు.కొంచెం ఘాటైన పదాలను ఉపయోగిస్తూ ఆమె లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

నళిని రాసిన లేఖ ఇదే..

ప్రభుత్వానికి తాను అందించిన వినతిపత్రాలపై సానుకూల స్పందన రాకపోవడంతో సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌లో ఆమె ఒక పోస్టు పెట్టారు. తనను పీఆర్ స్టంట్ కోసం వాడుకొని వదిలేశారని మాజీ పోలీస్ అధికారి నళిని ఆవేదన వ్యక్తం చేశారు.యాచకులకు ఇచ్చిన విలువ కూడా తనకు రేవంత్ ప్రభుత్వంలో ఇవ్వడంలేదన్నారు.రేవంత్ రెడ్డి సీఎం కొలువుకు ఎక్కగానే తనకు ఎక్కువ ప్రచారం కల్పించారని.. ఇప్పుడేమో చప్పుడే చేస్తలేదని నళిని పోస్టులో పేర్కొన్నారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరిగిన సందర్భంలోనూ నా వూసే ఎత్తకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు.ఇంతకీ తన రెండు దరఖాస్తులు బల్ల మీదనే ఉన్నయో లేక చెత్త బుట్టలోకి పోయినవో అనే అనుమానం కలుగుతుందన్నారు. సీఆర్వో, ఓఎస్డీకి ఓ లేఖ రాశానంటూ ఆమె ఫేస్‌బుక్ పోస్టులో పేర్కొన్నారు.

తీవ్ర ఆవేదనలో నళిని..

చిన్నప్పుడు అడుక్కుంటూ ఎవరైనా ఇంటి ముందుకు వస్తే..ఇంట్లో చల్లన్నం లేకపోతే పైకి వెల్లవయ్య అని మెల్లగా చెప్పేవాళ్లమని.. కనీసం అలాంటి మర్యాద అయినా తనకు ఇస్తారేమో చూడాలని పేర్కొన్నారు.తాను చాలా ఏళ్లుగా ఎవ్వరినీ కలవలేని.. ఉద్యమం చేసేటప్పుడే తనకు చాలా విషయాలు అర్థం అయ్యాయని చెప్పారు. ఒక నెలలో తన పిటిషన్‌పై విచారణ పూర్తి చేస్తారని భావించానని.. ఏడు నెలలు పూర్తైనా ఎటువంటి స్పందన లేకపోవడంతో.. రిమైండ్ లెటర్ రాయాల్సి వచ్చిందని నళిని తెలిపారు. సచివాలయం చుట్టూ తిరిగేంత సమయం,ఓపిక తన వద్ద లేవనే విషయాన్ని రేవంత్ రెడ్డిని కలినప్పుడే చెప్పానని నళిని తెలిపారు.

# శంషాబాద్ బోనాల మహోత్సవంలో

## ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,

### అమ్మ వారిని దర్శించుకున్న త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపటి నరేందర్



### మన సాక్షి గొంతుక /శంషాబాద్

ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్బంగా శంషాబాద్ పోచమ్మ, మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రార్థించారు. ఎంపీ, తోపాటు పూజలోత్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపతి నరేందర్ పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.

### ఈశ్వరరావుకి కిడ్నీ మార్పిడికి 15 లక్షలు ఖర్చు అవడం జరుగుతుంది దాతలు ఎవరు ఉంటే ఆర్థిక సాయం చేయవలసిందిగా కోరుతున్నాం



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా

కడుము గ్రామం కాలనీ చెందిన ఈశ్వరరావు గత కొద్ది కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు డాక్టర్ రెండు కిడ్నీలు పాడవడం జరిగింది కిడ్నీలు మార్పిడికి 15 లక్షలు వరకు ఖర్చవుతుంది డాక్టర్ చెప్పడం జరిగింది. దాతలు ఎవరైనా ఉంటే ఈశ్వరరావుకి ఆర్థిక సాయం చేయవలసిందిగా కోరుతున్నాం అదేవిధంగా గవర్నమెంట్ కూడా ఈశ్వరరావు కి ఆర్థిక సాయం చేయవలసిందిగా కోరుతున్నాం ఫోన్ పే నెంబర్ 8330979092

# ఎంపీ ని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

## నల్ల నాగుల శ్వేత వెంకట చారి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితమైన నల్ల నాగుల శ్వేత వెంకట చారి మర్యాదపూర్వకంగా కలిశారు. చేర్యాల మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రావలసిందిగా వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, డైరెక్టర్లు. మద్దూరు మండల్ శాఖ అధ్యక్షులు మేక మల్లేశం, దూల్మిట్ట మండల అధ్యక్షులు కొల సాయిలు, జిల్లా నాయకులు చెక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి , బెక్కంటి దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్ ,మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి, దూల్మిట్ట మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గద్దల మహేందర్, కాంగ్రెస్ నాయకులు పాలిత్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా మొగుళ్ల రాజిరెడ్డి

## జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిదిబచ్చన్నపేట మండలం

చేర్యాల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగుళ్ల రాజిరెడ్డి
జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పడమటి కేశపూర్ మాజీ సర్పంచ్ గిద్దల రమేష్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది యువకులు బచ్చన్నపేట మండలం నుండి పాల్గొని వారికి పూల బొకే అందించి, కేక్ కట్ చేపించి, శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.